



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 245 బుధవారం17-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## "మంత్రి సత్యవతి రాథోడ్ మహానటి"

# వార్త పై సర్వత్రా వైరల్

"కేంద్రంలో అధికార పార్టీ బిజెపి కాంగ్రేస్ పార్టీని బదనాం చేయడం కోసం యూరియా కొరతను సృష్టించి సరికొత్త నాటకానికి తెర తీసిందని కాంగ్రెస్ పార్టీ మొర్రో అని నెత్తినోరు కుట్టుకుంటుంది. జనం యూరియా కొరతతో డిస్టిబ్యూషన్ సెంటర్ లలో తొక్కీసలాటలో కొంతమంది. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ క్యూలో నిలుస్తూ షుగర్ బీపీ పేషెంట్లు సొమ్మ సిల్లీ నేలకూలిపోయిన సంఘటనలు రాష్ట మొత్తంగా జరుగుతూనే ఉన్నాయి. యూరియా కొరత తెచ్చిన తంటా తో ఉరుకుతూ పరుగుతూ హైవే రోడ్ల పైన యాక్సిడెంట్ లల్లో జనం ప్రాణాలు పోతున్నాయి. కోడెలు కోడెలు కొట్టుకుంటా ఉంటే లేగల కాళ్లు విరిగినట్లు, రెండు జాతీయ పార్టీల వ్యూహ ప్రతి వ్యూహాల నడుమ జనం సతమతం అవుతున్నారు.. సందట్లే సడేమియా అంటూ బిఆర్ ఎస్ పార్టీ, ఆపార్టీ ప్రజాప్రతినిధులు ప్రతి పక్షంగా తీసుకునే అంశాలు మొత్తంగా హాస్యాన్ని పండి స్తున్నాయి. పది ఏళ్ల లో టిఆర్ఎస్ గొప్పతనాన్ని చెప్పుకోవడం లో వైపల్యం చెందుతున్నారా,లేక 10ఏళ్ల బి ఆర్ ఎస్ పాలన పై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారో ఏమో గాని, కాంగ్రేస్ పై ఎత్తుకునే ఎత్తుకునే అంశం పై ప్రజల్లో బిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్న మాట గమనార్హం"





4

## ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్‌బరస్ట్.. ఇళ్లు, రోడ్లు ధ్వంసం.. ఆరుగురు మృతి

- ఉత్తరాఖండ్‌లో జల ప్రళయం.. డెహ్రాడూన్‌లో కొట్టుకుపోయిన ఇళ్లు, కార్లు!
- డెహ్రాడూన్ శివార్లలో భారీ మేఘవిస్ఫోటనం, కుండపోత వర్షం
- సహస్రధార ప్రాంతంలో కొట్టుకుపోయిన ఇళ్లు, దుకాణాలు, వాహనాలు
- ప్రఖ్యాత టపకేశ్వర్ మహాదేవ్ ఆలయంలోకి చేరిన వరద నీరు



2లో



## మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీగా విధులు

ట్రాన్స్ జెండర్ల ఉపాధి విషయంలో శ్రద్ధ కనబరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా ట్రాన్స్‌జెండర్లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైళ్లలో సెక్యూరిటీ గార్డులుగా నియమించింది. ఇందుకు సంబంధించి మంగళవారం 20 మంది ట్రాన్స్‌జెండర్లకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సచివాలయంలోని తన ఛాండర్‌లో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్స్‌కు ఆత్మగౌరవంగా బతికేందుకు అవకాశం కల్పిస్తోందన్నారు. ట్రాన్స్ జెండర్స్ సమాజంలో ఎవరికీ

మిగతా 2లో

## భక్తుల డబ్బు కళ్యాణ మండపాల నిర్మాణానికి కాదు: సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: దేవాలయాలకు భక్తులు సమర్పించే డబ్బులు కళ్యాణ మండపాల నిర్మాణానికి కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ నిధులను ప్రభుత్వ విధులుగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టుకు చెందిన మధురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరించింది. తమిళనాడు లోని ఐదు దేవాలయాలకు చెందిన నిధులతో రాష్ట్రం లోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కళ్యాణ మండపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తమిళనాడు సర్కారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కళ్యాణ మండపాల కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు.



## సర్కార్‌ను నడిపే సత్తా రేవంత్‌కు లేదు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్ర భుత్వానికి పాలనను నడిపించే సత్తా లేదని, అందుకే ప్రతిసారీ పాత ప్రభుత్వంపై నెపం నెట్టేస్తున్నదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. తమ చేతగానితనా న్ని గతం చాటున దాచిపెడుతున్నారని మం డిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి హనీమూన్ పీరియడ్ అయిపోయిందని, అందరికీ వారిపై నమ్మకం పోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్ఎస్ భ ద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, ఇతర ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ

మిగతా 2లో

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం 17 సెప్టెంబర్ 2025

# త్వరలో కిషోర బాలికా సంఘాలు : మంత్రి సీతక్క

కావాలని, ఇలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. కిశోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు చెక్ పెట్టగల శక్తి కిశోర బాలిక సంఘాల్లో ఉందని,వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. గ్రామాల వారీగా అధికారులు ఈ సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 5.15 లక్షల మంది కౌమార దశ బాలికలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, అదనపు సీఈఓ కాత్యాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జి. సృజన, యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్, కౌమార, యువజన అభివృద్ధి అధికారి ఎం. మురళీకృష్ణ, తరుణి సంస్థ చైర్‌పర్సన్ మమత రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు డి. అనసూయ సీతక్క, కొండా సురేఖలు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు సూచించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం లోగో ఆవిష్కరణ, సర్వ సభ్య సమావేశంలో మంత్రులు సీతక్క, సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి డి. అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని అన్నారు.మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత అని, ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరొకవైపు వృత్తి బాధ్యతలు రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నాయని, ఇటీవలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని తెలిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్‌ను నడిపే సత్తా రేవంత్‌కు లేదు

సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి మోసమే పునాది అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చేతిలో ప్రజలు మోసపోవడంలో వారి తప్పు లేదని, అబద్ధాల పునాదుల మీదనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత, కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇది ప్రజలకు తీరని ద్రోహం అని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడమే తమ నైజం అని రేవంత్ రెడ్డి గతంలోనే చాలాసార్లు స్పష్టంగా చెప్పారని, అయినప్పటికీ ప్రజలు ఆయన అబద్ధపు హామీలు నమ్మి ఓటు వేసి మోసపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగానే పాతకాలపు కాంగ్రెస్ రోజులను తీసుకువచ్చిందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించడంలో పార్టీగా విఫలమయ్యామంటూ కెటిఆర్ ఈ సందర్భంగా తమ పార్టీ వైఫల్యాన్ని కూడా ఒప్పుకున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని, అభివృద్ధిని చెప్పుకోలేకపోయామని అన్నారు. ఆ రోజే కాంగ్రెస్ పార్టీ దొంగ పార్టీ, మోసపు పార్టీ అని ప్రజలకు వివరిస్తే బాగుండేదని చెప్పారు. అయితే అనేక త్యాగాలు, ఉద్యమాలతో వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేయాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్రంపైనే దృష్టి పెట్టామని, రాజకీయాలపై దృష్టి పెట్టలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇప్పుడు చేస్తున్న తీరుగా అప్పుడు ప్రతిపక్షాలను అణచివేసి ఉంటే, కనీసం ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక కాంగ్రెస్ నాయకుడు కూడా మిగిలేవాడు కాదు అని పేర్కొన్నారు.
పంచాయతీ ఎన్నికల నుంచి మొదలుకొని ప్రతి ఎన్నికను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతున్నదని కెటిఆర్ అన్నారు. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ, వారు ఎందుకు పిరికివాళ్లుగా మారిపోయారో చెప్పాలని అడిగారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌ఎలు కాంగ్రెస్‌లో చేరారు.. ఉప ఎన్నికలకు పోదామని చెప్పాలని సవాల్ విసిరారు. ఎన్ని తమాషాలు చేసినా ఉప ఎన్నికలు తప్పవు అని%%.ఫిరాయింపు ఎంఎల్‌ఎలకు ఓటమి ఖాయం అని పేర్కొన్నారు. ఫిరాయింపుల కారణంగా పార్టీలో కల్తీ పోయిందని, ఎవరు ఏంటో తెలిసిపోయిందని చెప్పారు. ఇప్పుడు పార్టీ మరింత బలంగా మారిందని తెలిపారు. పార్టీ మారిన ఎంఎల్‌ఎలు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కనీసం ముఖ్యమంత్రి లేదా రాహుల్ గాంధీకి కూడా తమ పార్టీలో చేర్చుకున్న వారిని తమ ఎంఎల్‌ఎలు చెప్పుకునే దమ్ము లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ పార్టీ ఫిరాయింపులు వద్దంటే, రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులు చేసి బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.లక్కీ లాటరీలో మంత్రి అయిన పొంగులేటి పెద్దగా మాట్లాడుతున్నారుగత దీపావళికి బాంబులు పేలుతాయి అని మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ దీపావళి వచ్చిందని గుర్తు చేశారు. తంతే గారెలు బుట్టలో పడినట్టు, లక్కీ లాటరీలో పడ్డట్టు మంత్రి అయిన పొంగులేటి పెద్దగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఏడాది క్రితం పొంగులేటి ఇంటిపై జరిగిన దాడుల గురించి కేంద్రం గానీ, ఆయన గానీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బతికినంత కాలం ధైర్యంగా బతకాలి కానీ ఇంత నీచమైన కుమ్మక్కు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను, కాంగ్రెస్ పార్టీ పన్నిన కుట్రలను ఎదుర్కొంటున్నది తమ పార్టీయేనని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్,బిజెపి పార్టీ ఏకైక లక్ష్యం తెలంగాణ గొంతుకైన బిఆర్‌ఎస్‌ను లేకుండా చేయడమేనని ఆరోపించారు. కానీ, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో పార్టీ ఎల్లకాలం బలంగా ఇలాగే కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల తరపున కొట్లాడుతూనే ఉంటామని చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత ఒక ప్రాంతీయ పార్టీని పెట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక తెలుగు నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.భద్రాద్రి నుంచి వచ్చారు కాబట్టి రాముని చరిత్రే మనకు ఆదర్శం అని, వనవాసం అనంతరం పుణ్యపురుషుడు రాముడు పట్టాభిషిక్తుడయ్యారని తెలిపారు. మళ్ళీ మనందరం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బిఆర్‌ఎస్ స్వాగతించడాన్ని విమర్శిస్తున్న బిజెపి నేతలకు భారత రాజ్యాంగం, సుప్రీం కోర్టు మీద ఏమాత్రం గౌరవం లేదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. బిజెపిది నకిలీ జాతీయవాదమని, తమది మాత్రం ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయవాదమని స్పష్టం చేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడినీ సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి (జింగోయిజం) మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని వ్యాఖ్యానించారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బిజెపికి బిఆర్‌ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని అన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో చిందిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అని విమర్శించారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా.. ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోడీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కెటిఆర్ అన్నారు.కాంగ్రెస్ సర్కారు ఘోర తప్పిదం వల్ల ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ కుప్పకూలి మరణించిన ఆరుగురి మృతదేహాలను బయటకు తీయలేక చేతులెత్తేశారని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. చివరికి హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి పార్థివదేహాలను మూడురోజులైనా గుర్తించలేరా..? అని ప్రశ్నించారు. ఇంతకన్నా అసమర్థత, చేతకానితనం, పరిపాలనా వైఫల్యం ఇంకోటి ఉంటదా..? అని అడిగారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత, మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా..?అని ప్రశ్నించారు. చిన్న పాటి వర్షానికే పొంగిపొర్లుతున్న నాలాలు, చివరికి ప్రజల ప్రాణాలు హరిస్తుంటే సిఎం మున్సిపల్ మంత్రిగా కూడా ఉండి ఏం చేస్తున్నట్టు..? అని నిలదీశారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల కష్టాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను కూడా నిర్వీర్యం చేయడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో ఆరుగురిని సజీవ సమాధి చేసి ఇప్పటికే మహాపాపం మూటగట్టుకున్నారని అన్నారు. నాలాల్లో బలిచేసిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బిఆర్‌ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్‌బరస్ట్.. ఇళ్లు, రోడ్లు ధ్వంసం.. ఆరుగురు మృతి

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్‌బరస్ట్ సంభవించింది.డెహ్రాడూన్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోనూ మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఆరుగురు మృత్యువాత పడ్డారు. పలువురు గల్లంతయ్యారు. వరదతోపాటు వచ్చిన బురద ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. ఒక వంతెన కొట్టుకుపోయింది. డెహ్రాడూన్‌లో ప్రవాహ ఉద్ధృతికి ఐదుగురు కొట్టుకుపోయారు. 584 మంది వరద నీటిలో చిక్కుకున్నారు. తమ్సా, టన్స్, సాంగ్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తమ్సా నది గట్టుపైన తాపకేశ్వర ఆలయం ఉంది. తమ్సానదితోపాటు గంగా,యమున నదులు ప్రమాద స్థాయికి చేరువలో ఉన్నాయి. తమ్సానది వేగంగా ఉప్పొంగుతోంది. ఆలయాన్ని, ఆలయ ప్రవేశ ద్వారం వద్ద నున్న భారీ హనుమాన్ విగ్రహాన్ని వరదనీరు ముంచెత్తింది. హనుమాన్ విగ్రహం భుజాల వరకు వరద నీరు చేరింది.
నదీ జలాలు ఈ విధంగా ఉద్ధృతంగా పెరిగిపోతుండడం గత 30 ఏళ్లలో తాను చూడలేదని ఆలయ పూజారి బిపిన్ జోషి ఆందోళన చెందారు. నదీ ప్రవాహం ముంచెత్తే సమయంలో అదృష్టవశాత్తు ఆలయంలో కొద్ది మంది మాత్రమే భక్తులు ఉన్నారని , ఆలయంలో ఉన్న పూజార్లు సురక్షితంగా ఉన్నారని చెప్పారు. వరద బాధిత ప్రాంతాల్లోని 300 నుంచి 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు విపత్తు నిర్వహణ విభాగం కార్యదర్శి వినోద్ కుమార్ తెలియజేశారు. డెహ్రాడూన్ లోని పౌంధ ఏరియా లోని దేవభూమి ఇనిస్టిట్యూట్ ఆవరణలో నీరు నిలిచిపోవడంతో దాదాపు 200 మంది పిల్లలు చిక్కుకున్నారు. వారిని ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం రక్షించిందని డైరెక్టర్ జనరల్ ఇన్‌ఫర్మేషన్ బన్సీధర్ తివారీ పేర్కొన్నారు. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. టెహ్రీలో నీరు నిల్చిపోవడంతో గీతాభవన్‌లో చిక్కుకున్న ప్రజలను తరువాత రక్షించారు. నైనిటాల్‌లో కొండచరియలు విరిగి అడ్డంగా పడిపోవడంతో రహదారి దిగ్బంధమైంది. మఝ్రా గ్రామం లోని నివాసాలపై కొండచరియలు పడిపోవడంతో ఇళ్లను విడిచిపెట్టి ఆ గ్రామ ప్రజలు రోడ్డెక్కారు. కొంతమంది గల్లంతయ్యారని చెబుతున్నారు. సాంగ్ నది ఉప్పొంగి పరిసరాలు జలమయమయ్యాయి. దీంతో మాల్‌దేవత బ్రిడ్జి ప్రమాదంలో పడింది. డెహ్రాడూన్ ఐటి పార్క్ ఏరియా లోని అనేక కార్యాలయాల్లో నీరు చేరింది.
వరద ప్రవాహంలో బోల్తా పడిన ట్రాక్టర్.. 10 మంది గల్లంతు
మంగళవారం డెహ్రాడూన్ లోని నదిని దాటడానికి ప్రయత్నించగా వరద ఉద్ధృతి పెరగడంతో ప్రమాదవశాత్తు నదిలో ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్‌లో ఉన్న 10 మంది వరద నీటిలో గల్లంతయ్యారు. స్థానికులు వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయిందని అధికారులు తెలిపారు. నదిలో కొట్టుకుపోయిన వారంతా కూలీలని , ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్తుండగా, ఈ సంఘటన చోటు చేసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. మరో ప్రాంతంలో స్వర్ణ నదికి సమీపంలో వరదల్లో చిక్కుకున్న ఓచిన్నారిని ఎస్డీర్‌ఎఫ్ బృందాలు కాపాడాయి. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు డెహ్రాడూన్, ముస్సోరీ మాల్ లోని పలు ప్రాంతాలు నీట మునగడంతో ప్రజలు వరదలో చిక్కుకుపోయారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా సహాయక బృందాలు దాదాపు 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.
పరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పర్యటన
డెహ్రాడూన్ జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్నమాల్‌దేవత, కేశర్వాలా ప్రాంతాలలో మంగళవారం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పర్యటించారు. భారీ వర్షాల వల్ల అన్ని నదులు పొంగి పొర్లుతున్నాయని తెలిపారు. 25 నుండి 30 చోట్ల రోడ్లు తెగిపోయాయని, ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి రెస్క్యూ బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలతో విధ్వంసమైన ప్రాంతాల పరిస్థితిని ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి ధామి తెలియజేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. రాష్ట్రంలోని వరద బాధిత ప్రజలను కేంద్రం ఆదుకుంటుందని వారు హామీ ఇచ్చినట్టు పేర్కొంది.

# మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీగా విధులు

తక్కువ కారని, సమాజంలో తలెత్తుకుని బ్రతికే వారని నిరూపించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటి వరకు ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద భిక్షాటన చేసిన వారికి ట్రాఫిక్ నియంత్రణలో అవకాశాలు కల్పించగా, ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మందిని సెక్యూరిటీ గార్డులుగా నియమించడం చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచిందన్నారు.సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300- నుండి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కష్టపడి పనిచేస్తే మీకే కాకుండా, ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా తలెత్తుకొని తిరిగే భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. మీరు ఈ సమాజానికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని మంత్రి ఉద్బోధించారు. మహిళా, శిశు సంక్షేమ, ఎస్‌సి అభివృద్ధి విభాగం సీనియర్ ఐఎఎస్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ట్రాన్స్‌జెండర్‌లను తక్కువ చేసి చూశారని, ఇప్పుడు అదే సమాజం అంగీకరించే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఒక చిన్న అడుగుతో గొప్ప మార్పు సాధ్యం అవుతుందని, మీరు నిజాయితీగా పనిచేస్తే గుర్తింపు మీకే వస్తుంది అని వారి నుద్దేశించి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆసుపత్రుల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ గదులు, మైత్రి క్లినిక్‌ల ద్వారా మానసిక సహాయం, గుర్తింపు కార్డులు, స్కిల్ డెవలప్‌మెంట్, బ్యాంకు లింకేజీ లేకుండా ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ట్రాన్స్‌జెండర్ల సేవలకు ఆసక్తి చూపుతున్నాయని, ఈ నియామకాలు ప్రైవేట్, పబ్లిక్ రంగాలపై ప్రభావం చూపి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని అన్నారు. బాధితులు అన్న ముద్ర నుండి భాగస్వాములు అనే గౌరవప్రదమైన స్థాయికి ఈ నియామకాలు తీసుకెళ్తున్నాయన్నారు. ఇది ఉద్యోగం మాత్రమే కాదు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, సమాజంలో నిలబెట్టే జీవితం వైపు తీసుకెళ్లే విప్లవాత్మక అడుగు అని ఒక ట్రాన్స్‌జెండర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఎస్ఐఎస్ ఇండియా లిమిటెడ్ నిర్వాహకులు గిరిజష్ పాండే, ట్రాన్స్‌జెండర్లకు యూనిఫామ్‌లను స్పాన్సర్ చేసిన దీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఫౌండర్ ముకుంద మాల, మౌంట్ ఫాంట్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ వర్గీస్ తెక్కనాథ్, ట్రాన్స్ వెల్ఫేర్ ఫౌండర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ దెబ్బకు మసూద్ అజహర్ కుటుంబం ముక్కలైంది: జైషే మహమ్మద్


కుటుంబ సభ్యులు మరణించినట్లు ధృవీకరించింది. ఈ మేరకు జైష్ అగ్ర కమాండర్లలో ఒకరైన మసూద్ ఇలియాస్ కశ్మీరీ మాట్లాడిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.మే 7వ తేదీన బహావల్‌పూర్‌లోని జైష్ ప్రధాన కార్యాలయం 'జామియా మసీదు సుభాన్ అల్లా'పై భారత బలగాలు జరిపిన దాడిలో మసూద్ అజహర్ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని ఆ కమాండర్ పేర్కొన్నాడు. "మే 7న భారత బలగాలు మౌలానా మసూద్ అజార్ కుటుంబాన్ని ఛిద్రం చేశాయి" అని కశ్మీరీ ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, మేనకోడలు, ఇతర సమీప బంధువులు మొత్తం 10 మంది మరణించినట్లు సమాచారం. వారితో పాటు అజహర్ ప్రధాన అనుచరులైన నలుగురు సహాయకులు కూడా హతమయ్యారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతీకారంగానే భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. బహావల్‌పూర్‌తో పాటు మరో ఎనిమిది ఉగ్రవాద శిబిరాలను కూడా భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ దాడిలో మసీదులోని ఒక డోమ్ దెబ్బతిన్నట్లు, లోపల తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి.అయితే, ఈ దాడి గురించి పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కానీ, అజహర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులు, అంతర్జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. ఆ కార్యక్రమానికి మసూద్ అజహర్ కూడా హాజరై కొద్ది నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.మసూద్ అజహర్, 2016 పఠాన్‌కోట్, 2019 పుల్వామా దాడుల వెనుక ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. తాజా నిఘా సమాచారం ప్రకారం, అజహర్ ప్రస్తుతం తన స్థావరమైన బహావల్‌పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్-బల్టిస్థాన్ ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. అక్కడి స్కర్దు ప్రాంతంలో అతని కదలికలను గుర్తించారు. అజహర్ ఆఫ్ఘనిస్థాన్‌లో ఉండవచ్చని గతంలో పాక్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ చేసిన వ్యాఖ్యలకు ఈ సమాచారం విరుద్ధంగా ఉంది.

## వచ్చే ఏడాదికి కేబుల్ కార్



గోల్కొండ నుంచి టూంబ్స్ వరకు సుమారుగా 1.5 కిలోమీటర్ల మేర రోప్ వే (స్కైవే కేబుల్‌కార్‌ను) వేయడానికి హెచ్‌ఎండిఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. దీంతోపాటు హైదరాబాద్ పరిధిలో పాదాచారుల కోసం రెండుచోట్ల స్కైవాక్‌లను నిర్మించాలని హెచ్‌ఎండిఏ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి కన్సల్టెన్సీ కోసం హెచ్‌ఎండిఏ టెండర్‌లను పిలిచింది. గోల్కొండను చూడడానికి వచ్చే సందర్శకులు టూంబ్స్ వరకు సుమారుగా 1.5 కిలోమీటర్ల మేర వెళ్లాలంటే రహదారి చిన్నగా ఉండడం, వాహనాలతో ట్రాఫిక్ జాం కావడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఈ ఇబ్బందులను అధిగమించడానికి రోప్‌వే వేస్తే పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తవని హెచ్‌ఎండిఏ భావిస్తోంది.
అందులో భాగంగా రోప్‌వే వేయడానికి సాధ్యాసాధ్యాలను హెచ్‌ఎండిఏ పరిశీలిస్తోంది. అయితే, రోప్‌వే కోసం ఎంపికయ్యే కన్సల్టెన్సీ గోల్కొండ టు టూంబ్స్‌ల మధ్య ఉన్న రక్షణశాఖ స్థలాలకు ఇబ్బంది కాకుండా వారితో సమన్వయం చేసుకునేలా వ్యవహారించడంతో పాటు దానికి అయ్యే ఖర్చు, తదితర అంశాల గురించి హెచ్‌ఎండిఏకు నివేదిక అందచేయనుంది. ఒకవేళ కన్సల్టెన్సీ అధ్యయనం తరువాత నివేదిక అందచేస్తే త్వరలోనే ఈ రోప్‌వే నిర్మాణం పట్టాలెక్కనుంది. 2026లో ఈ రోప్‌వే నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.కూకట్‌పల్లి జేఎన్‌టియూ నుంచి లూల్లూ మాల్, జేఎన్‌టియూ మెట్రో వరకుకూకట్‌పల్లి జేఎన్‌టియూ నుంచి లూల్లూ మాల్, జేఎన్‌టియూ మెట్రోవరకు స్కైవాక్‌ను నిర్మించాలని హెచ్‌ఎండిఏ భావిస్తోంది. అందులో భాగంగా దీనికి సంబంధించి సర్వే నిర్వహిస్తోంది. ఉప్పల్ జంక్షన్‌లో నిర్మించిన స్కైవాక్ మాదిరిగానే ఇక్కడ నిర్మాణం జరపాలని హెచ్‌ఎండిఏ భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే ఈ నిర్మాణానికి సంబంధించి కావాల్సిన స్థల సేకరణ గురించి స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించినట్టుగా తెలిసింది.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మెట్రో స్టేషన్ వరకుసికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ మెట్రో స్టేషన్ వరకు మరో స్కైవాక్‌ను నిర్మించాలని హెచ్‌ఎండిఏ కసరత్తు చేస్తోంది. దీనికోసం ఇప్పటికే కన్సల్టెన్సీను సైతం ఎంపిక చేసినట్టుగా తెలిసింది. రైల్వేస్టేషన్ నుంచి బయటకు వచ్చిన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, ప్రయాణికులతో రోడ్లు ట్రాఫిక్ జాంలు కాకుండా హెచ్‌ఎండిఏ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మెట్రో ఎక్కాల్సిన ప్రయాణికులు, మెట్రో స్టేషన్‌కు వెళ్లేలా, బస్టాప్‌లకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్‌లకు వెళ్లేలా ఈ స్కైవాక్ నిర్మాణం చేపట్టనున్నట్టు హెచ్‌ఎండిఏ అధికారులు తెలిపారు.

## న్యూయార్క్ టైమ్స్‌పై ట్రంప్ 15 బిలియన్ డాలర్ల దావా



%న్యూయార్క్ : గత కొన్ని దశాబ్దాలుగా న్యూయార్క్ టైమ్స్ పత్రిక తనపై అసత్య ప్రచారాలని వ్యాప్తి చేస్తోందని ఆరోపిస్తూ ఆ పత్రికపై 15 బిలియన్ డాలర్ల'(రూ.1.32 లక్షల కోట్ల')కు అమెరికా అధ్యక్షుడు సోమవారం దావా వేశారు. ఈ పత్రికతోపాటు ఆ పత్రిక జర్నలిస్టులు నలుగురిపై ఫ్లోరిడా లోని యుఎస్ డిస్ట్రిక్టు కోర్టులో దావా దాఖలైంది. తనపై అనేక కథనాలు వ్యతిరేకంగా ప్రచురించారని, దాంతోపాటు ఒక పుస్తకాన్ని కూడా ఆ పత్రిక జర్నలిస్టులు ఇద్దరు రచించి 2024 ఎన్నికల వరకు ప్రచురించారని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్ పరువుకు నష్టం కలిగేలా దురుద్దేశ్యపూర్వకంగా ఇవన్నీ ప్రచురించారని దావాలో పేర్కొన్నారు.అయితే దీనిపై న్యూయార్క్ టైమ్స్ ఇంతవరకు స్పందించలేదు. ఆ పత్రిక రాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్ పార్టీకి వర్చువల్ మౌత్‌పీస్‌గా మారిందని , అధ్యక్షపోటీలో నా ప్రత్యర్థి కమలా హారిస్‌కు మద్దతుగా నిలిచిందని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా న్యూయార్క్‌టైమ్ కథనాలు ప్రచురిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలు ఉన్నాయంటూ ఆ పత్రిక ప్రచురించిన కథనం సంచలనం రేపింది. ఈ కథనాల నేపథ్యంలో ట్రంప్ ఆ పత్రికపై దావా వేశారు. ఇతర మీడియా సంస్థలపై కూడా ట్రంప్ దావా వేశారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ , మీడియా మొగల్‌పై 10 బిలియన్ డాలర్లకు దావా వేశారు. రూపర్ట్ మర్డోక్ అనే ఆస్ట్రేలియన్‌అమెరికన్ వ్యాపారవేత్తకు చెందిన మీడియా మొగల్‌లో అత్యధిక సంపన్నుడు జెఫ్రీ ఎపిస్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలు ఉన్నాయన్న కథనం జులైలో వెలువడింది.

## రామ్‌గోపాల్‌వర్మపై మరో కేసు నమోదు

%వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై రిటైర్డ్ ఐపిఎస్ అంజనా సిన్హా హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశారు. తన అనుమతి లేకుండా తన ఐడెంటిటీని తప్పుగా ఉపయోగించారని ఆమె రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దహనం అనే వెబ్‌సిరీస్‌లో తన అనుమతి లేకుండా తన ప్రొఫెషనల్ ఐడెంటిటీని వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించారని అంజనా ఫిర్యాదులో పేర్కొన్నారు. 'దహనం' వెబ్‌సిరిస్‌కు నిర్మాత రామ్‌గోపాల్‌వర్మ, దర్శకుడు అగస్త్య మంజు. 2022లో చిత్రీకరించిన దహనం వెబ్‌సిరీస్‌పై ఫిర్యాదు వచ్చింది. కథ రాయల సీమ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతుంది. అప్పట్లో అంజనా సిన్హా అక్కడ వివిధ హొదాల్లో పనిచేశారు. ఆమె వృత్తిపరమైన ఐడెంటిటీని దహనం వెబ్ సిరీస్‌లో ఉపయోగించారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న అంజనా సిన్హా ప్రస్తుతం ఫిర్యాదు చేశారు. 1990 బ్యాచ్‌కు చెందిన అంజన తెలుగు రాష్ట్రాల్లో ఎడిజిపి హొదా వరకూ ఉన్నారు. రాయలసీమలో ఎస్పీగా,డిఐజిగా పనిచేశారు.'ఓ స్నేహితుడి ద్వారా నాకు ఈ విషయం కాస్త ఆలస్యంగా తెలిసింది

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

బుధవారం 17 సెప్టెంబర్ 2025

### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ,




తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 16తొరూర్ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులపై పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ . తొరూర్ మున్సిపాలిటీలో ఇంకా పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు మరియు సిసి డ్రెయిన్ పనులు పండుగల దృష్ట్యా అత్యవసరంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, వాటి నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. అంతేకాకుండా, తొరూర్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తి చేసి త్వరగా ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ ని అభ్యర్థించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ప్రజలకు లబ్ధి చేకూరే పనులు పెండింగ్‌లో ఉండకూడదు. అభివృద్ధి పనులను నిరంతరాయంగా పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించటం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు..కలెక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థనపై సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది..

### శాంతియూత వినాయకచవితి సందర్భంగా సన్మానించిన ఐపిఎస్ రావుల గిరిధర్



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 16 వనపర్తి గౌరవ %శ్రీ% రావుల గిరిధర్ వినాయక చవితి శాంతియుత కార్యక్రమం జరిగినందుకు ప్రతి మండల సంఘ యూత్ కమిటీ అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి మండల్ నుంచి అధ్యక్షత వహించిన యువకులందరికీ శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది సిట్టిరాజుల శివ శ్రీరంగాపూర్ మండల భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ వనపర్తి జిల్లా రజక యువజన సంఘం అధ్యక్షుడు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ %వీ%. గంగాధర్ యాదవ్

## ఇల్లందు డిప్యూటీ ఎమ్మార్వో పై రెండవ సారి సమాచార కమిషన్ కు అప్పీల్..



తెలంగాణా ప్రభుత్వము
తహాశీల్దార్ వారి కార్యాలయం :: ఇల్లందు

Rc.No.B/RTI/54/2025 తేది:11-09-2025

మెమో

విషయం:- సమాచారహక్కు చట్టం -2005- - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – కొత్తగుడెం డివిజన్ – ఇల్లందు మండలం – శ్రీ విశ్వ జంపాల (అడ్వకేట్), విజ్ఞాన్ టవర్స్, పుట్టకోట బజార్, గార్ల గ్రామం & మండలం, మహబూబాబాద్ జిల్లా గారు సమాచార హక్కు చట్టం క్రింద చేసిన దరఖాస్తు నకు సమాచారము ఇచ్చుట గురించి.

సూచన:-1) శ్రీయుత రెవిన్యూ డివిజినల్ అధికారి కొత్తగూడెం అప్పీల్ నెంబర్ 1/2180/RTI-51/2025
2) శ్రీ విశ్వ జంపాల (అడ్వకేట్), విజ్ఞాన్ టవర్స్, పుట్టకోట బజార్, గార్ల గ్రామం & మండలం, మహబూబాబాద్ జిల్లా వారి దరఖాస్తు తేది:09-05-2025.

<> <> <>

పై సూచన యందు శ్రీ విశ్వ జంపాల (అడ్వకేట్), విజ్ఞాన్ టవర్స్, పుట్టకోట బజార్, గార్ల గ్రామం & మండలం, మహబూబాబాద్ జిల్లా సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేసియున్నారు.

ఇట్టి విషయమై తెలియజేయునది ఏమనగా:

| క్ర. సం | కోరిన సమాచారం | సమాచారం |
|---|---|---|
| 1 | 1)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, సుదిమళ్ళ రెవిన్యూ గ్రామం షెడ్యూల్ ఏరియా (ఏజెన్సీ ఏరియా) లో ఉన్నది. లేనిది పూర్తి వివరాలు తెలుపుతూ సంబంధిత ఆధార పత్రాలను ధ్రువికరించి ఇవ్వగలరు<br><br>2) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, సుదిమళ్ళ రెవిన్యూ గ్రామ సర్వే నంబరు 658/ఆ, విస్తీర్ణం.2.20 ఎకరాలు మరియు సర్వే నంబరు 659/2, విస్తీర్ణం.1.20 ఎకరాలు గల భూమి షెడ్యూల్ ఏరియా (ఏజెన్సీ ఏరియా) లో ఉన్నది, లేనిది పూర్తి వివరాలు తెలుపుతూ సంబంధిత ఆధార పత్రాలను ధ్రువికరించి ఇవ్వగలరు . | The Scheduled Area (Part-B States) Order 1950 Presidential Order ప్రకారం సుదిమళ్ళ విలేజ్ షెడ్యూల్ ఏరియా పరిధిలో కలదు. Ministry of Social Justice and empowerment website ద్వార మీరు సమాచారం పొందగలరు. కావున తెలియజేయనైనది. |

ప్రజా సమాచార అధికారి &
నాయబ్ తహాశీల్దార్ ,ఇల్లందు.

శ్రీ విశ్వ జంపాల (అడ్వకేట్), విజ్ఞాన్ టవర్స్, పుట్టకోట బజార్, గార్ల గ్రామం & మండలం, మహబూబాబాద్ జిల్లా
శ్రీయుత రెవిన్యూ డివిజినల్ అధికారి కొత్తగూడెం గారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించనైనది.

తొలి సమయం డిస్క హైదరాబాద్ హైదరాబాద్ సెప్టెంబర్ 16: సుదీర్ఘకాలం 180 రోజుల తర్వాత ఆర్టీఐ ప్రధమ అప్పీల్ విచారణ రోజు కొత్తగూడెం ఆర్టీవో కార్యాలయంలో అసంపూర్ణ సమాచారం 16.09.2025 రోజున ఇల్లందు డిప్యూటీ ఎమ్మార్వో ఇచ్చి చేతులు దులుపుకున్నారని,కనుక సమాచార హక్కు చట్టం పై ఎమ్మార్వో నిర్లక్ష్యపు నిర్వాకంపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కు ద్వితీయ అప్పీల్ చేయనున్నట్లు, అడ్వకెట్ జంపాల విశ్వ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

### కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప గారి 14వ వర్ధంతి కొత్తకోటలో ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక.



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 16ఈరోజు ఉదయం 11 గంటలకు కొత్తకోటలోని అయ్యప్ప చౌరస్తాలో ఆయన విగ్రహానికి ఆయన తమ్ముడు పొగాకు విశ్వేశ్వర్ మరియు పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ వనపర్తి అసెంబ్లీ ఏర్పడిన నాటినుండి ఎమ్మెల్యేలలో మొట్టమొదటిసారి బీసీ ఎమ్మెల్యే లాగా వనపర్తి లో గెలిచిన ఘనత అయ్యప్ప గారిదని వారి దారిలో జయరాములు గారు, డాక్టర్ బాలకృష్ణ గారు మాత్రమే బీసీ ఎమ్మెల్యేలుగా గెలిచారని కనుక వీరి మార్గంలో బీ.సీ లంతా ఏకమై రాబోవు ఎలక్షన్లలో బీసీ ఎమ్మెల్యేలు కావాలని ఆకాంక్షిస్తున్నాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని పొగాకు అయ్యప్ప విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు

## గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

### గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 16ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ %హాదీ% స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు %ఒ% స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ని ఆహ్వానించారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. %–% మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, సమానత్వం ఈనాటి సమాజానికి అత్యంత అవసరం. కొత్త తరానికి ఆయన ఆలోచనలు, జీవన విధానాన్ని పరిచయం చేయడం ఎంతో గొప్ప కార్యక్రమం.




అక్టోబర్‌లో జరగబోయే ఈ జాతీయ సదస్సు విజయవంతం కావడానికి అందరం కలిసి కృషి చేయాలి అని పేర్కొన్నారు..అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.%–% గాంధీజీ విగ్రహాల ప్రదర్శన ద్వారా ప్రతి ఇంటికీ, ప్రతి మనసుకీ శాంతి, గాంధేయం చేరుతుంది. ఇలాంటి కార్యక్రమాలు గాంధీజీ ఆత్మను సజీవంగా ఉంచుతాయి అని అభిప్రాయపడ్డారు..ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## పాలకుర్తి మండలంలో కాంగ్రెస్ సమీక్షా సమావేశం..

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అధ్యక్షత

తొలి సమయం పాలకుర్తి సెప్టెంబర్ 16ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలానికి చెందిన ముఖ్య నాయకులు, ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్లు, విలేజ్ కోఆర్డినేటర్లు, అలాగే వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలు చురుకుగా సాగాలి. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి. గ్రామ స్థాయిలోనే పార్టీ బలంగా నిలిస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో ముందుకు దూసుకెళ్తుంది అని అన్నారు..అలాగే వారు గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు సూచిస్తూ %–% ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉండాలి. కాంగ్రెస్ సిద్ధాంతాలు, పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూడాలి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే మా ముఖ్య ధ్యేయం అని పేర్కొన్నారు..ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ స్థాయిలో పార్టీ



బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అలాగే గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల కోఆర్డినేటర్స్, మండల ప్రధాన నాయకులు, యువనేతలు, మహిళా నాయకులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు, ఉపాధ్యాయునికి ఘన సన్మానం



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 16 పెబ్బేరు మండలంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన పెబ్బేరు సీనియర్ జర్నలిస్టు నారాయణదాసు శ్రీనివాసులు గారిని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన దొడ్ల దయానంద్ గారిని పెబ్బేరు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మెమొంటోలను అందజేయడమైనది. భవిష్యత్తులో వారు ఎన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించడమైనది.

ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి సదుర్ల సురేష్, గౌరవ అధ్యక్షులు సదుర్ల శంకర్, డాక్టర్ నారాయణ, ఉపాధ్యక్షులు సుగురు జయన్న,దొడ్ల వరదరాజులు, కోశాధికారి ఆంజనేయులు, ఆరేపల్లి గోవిందు, ఆరెపల్లి సోమరాజు, సదుర్ల శ్రీనివాసులు, సుగురు రవి, సురేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ లో పి వై ఎల్ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### పి వై ఎల్ రాష్ట్ర కమిటి సభ్యుడు వాంకుడోతూ మోతిలాల్

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 16. సెప్టెంబర్ 25, 26 తేదీల్లో సూర్యపేట జిల్లా కోదాడ పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు యువత,యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం( పివైఎల్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి, రాష్ట్రకమిటి సభ్యుడు కామ్రేడ్ వాంకుడోతూ మోతిలాల్ పిలుపునిచ్చారు.

సోమవారం ఇల్లందు మండల కేంద్రంలో జరిగిన పి వై ఎల్ ఇల్లందు మండల కమిటీ అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం లో రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక రకాల హామీలు ఇచ్చిందని,ఇప్పుడు అమలు చేయటంలో విపల మైందని, నిరుద్యోగ భృతి, ఒక సంవత్సర%శీ% లోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండరు అమలు చేయడం లో ప్రభుత్వం విఫలం అయింది అని ఆరోపించారు.

సెప్టెంబర్ 25 – 26 తేదీలలో జరిగే క్లాసులలో నిర్మాణం – పని విధానం అనే సబ్జెక్ట్ పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు ఐలయ్య, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, భారతవిప్లవోద్యమంలో యువకుల పాత్ర



న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, మతం – పాసిజం విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, నిరుద్యోగం – యువకుల పాత్ర అనే అంశం పై గౌని ఐలయ్య న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బోధిస్తారని, ఈ క్లాసులకు అధిక సంఖ్యలో యువకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రావూరి ఉపేందర్, మాలు, రామచంద్రయ్య,లక్ష్మణ్, మాధవ్, రమణయ్య,క్రిష్ణ, కిషోర్, బావుసింగ్, విజయ్, రమేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు

## జేయు ఎన్ టి హెచ్ లో సైబర్ నేరాలపై

## పోలీసుల అవగాహన కార్యక్రమం

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.




తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్16 : మహబూబాబాద్ పట్టణంలోని జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓటిపి లు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తెలియపరచినారు
మరియు అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు మహబూబాబాద్ టౌన్ ఎస్సై టీ. అశోక్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సింహులపేట మండలం హమాలి సంఘము అధ్యక్షులు మల్లేష్ ఎన్నికైనారు..



తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 16 : నర్సింహులపేట మండల హమాలి సంఘం అధ్యక్షుడిగా సురబోయిన మల్లేష్ ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శి గా రావుల యాకయ్య ఎన్నికైనారు. హమాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నాగన్న, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ ,ముఖ్య అతిథిగా గునిగంటి మోహన్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీని ఎన్నుకున్నారు..అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ నర్సింహులపేట హమాలి సంఘం బలోపేతనికి కృషి చేస్తానని తెలిపారు..ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా సురబోయిన వీరన్న, సహాయ కార్యదర్శి గా కోడి సంపత్ ,కార్యదర్శి సభ్యులు గా ఉప్పయ్య ,రామచంద్రు ,శ్రీను ,మల్లయ్య, యాకయ్య లను ఎన్నుకున్నారు..

## బతుకమ్మ పండగ సందర్భంగా పరిసరాల పరిశుభ్రం కోసం కమిషనర్ కి మెమోరాండం




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 16.21వ తారీకు నుండి ప్రారంభమవుతున్న బతుకమ్మ పండుగ సందర్భంగా సత్యనారాయణ పురం దారిలో ఉన్న కుంట వద్ద శుభ్రం చేపిచ్చి లైట్స్ పెట్టించగలరని అదేవిధంగా 5వ వార్డ్ లో ఉన్న రింగుల బ్రిడ్జి బతుకమ్మ ఘాట్ వద్ద కూడా శుభ్రం చేపించి లైట్స్ పెట్టించగలరని కోరుచు కమీషనర్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పనులను చేయగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యలమందల వీణ, మాజీ కౌన్సిలర్ యలమందల వాసు, మాజీ కౌన్సిలర్ తోట లలిత శారదా, మాజీ కౌన్సిలర్ సామల మాధవిరవి ,3వ వార్డ్ నాయకులు నహీం పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణంలో ఘనంగా సేవాపక్షం కార్యక్రమం.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 16.బీజేపీ కేంద్ర,రాష్ట్ర,జిల్లా పార్టీల ఆదేశం మేరకు ఈ రోజు ఇల్లందు పట్టణం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో జరిగిన "సేవాపక్షం" కార్యక్రమం కార్యశాల జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు శ్రీ జల్లరపు శ్రీనివాస్ గారు విచ్చేసి మాట్లాడుతూ సేవాపక్షం కార్యక్రమం సెప్టెంబర్ 17 భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి లవరకు రక్తదాన శిబిరం,తల్లిపేరున ఒక మొక్క,స్వచ్ఛ భారత్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి,మండల అధ్యక్షులు బట్టు రమేష్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్,జిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత,రాష్ట్ర యువమోర్చ నాయకులు సేనాపతి మురలీ,సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి రేవల్ల నాగరాజు, యువమోర్చ నాయకులు వడికిచర్ల రాహుల్,నరసింహారెడ్డి,ప్రశాంత్,రమేష్,మండల నాయకులు,మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# "మంత్రి సత్యవతి రాథోడ్ మహానటి"

# వార్త పై సర్వత్రా వైరల్

"కేంద్రంలో అధికార పార్టీ బిజెపి కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం కోసం యూరియా కొరతను సృష్టించి సరికొత్త నాటకానికి తెర తీసిందని కాంగ్రెస్ పార్టీ మొర్రో అని నెత్తినోరు కుట్టుకుంటుంది. జనం యూరియా కొరతతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో తొక్కిసలాటలో కొంతమంది. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ క్యూలో నిలుస్తూ షుగర్ బీపీ పేషెంట్లు సొమ్మ సిల్లీ నేలకూలిపోయిన సంఘటనలు రాష్ట్ర మొత్తంగా జరుగుతూనే ఉన్నాయి. యూరియా కొరత తెచ్చిన తంటా తో ఉరుకుతూ పరుగుతూ హైవే రోడ్ల పైన యాక్సిడెంట్ లల్లో జనం ప్రాణాలు పోతున్నాయి. కోడెలు కోడెలు కొట్టుకుంటా ఉంటే లేగల కాళ్లు విరిగినట్లు, రెండు జాతీయ పార్టీల వ్యూహ ప్రతి వ్యూహాల నడుమ జనం సతమతం అవుతున్నారు.. సందట్లే సడేమియా అంటూ బిఆర్ ఎస్ పార్టీ, ఆపార్టీ ప్రజాప్రతినిధులు ప్రతి పక్షంగా తీసుకునే అంశాలు మొత్తంగా హాస్యాన్ని పండి స్తున్నాయి. పది ఏళ్ల లో టిఆర్ఎస్ గొప్పతనాన్ని చెప్పుకోవడం లో వైపల్యం చెందుతున్నారా,లేక 10ఏళ్ల బి ఆర్ ఎస్ పాలన పై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారో ఏమో గాని, కాంగ్రేస్ పై ఎత్తుకునే ఎత్తుకునే అంశం పై ప్రజల్లో బిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్న మాట గమనార్హం"





◆ **సంక్షేమ పథకాలతో జోకొట్టిన బిఆర్ ఎస్ పార్టీ పై ఎత్తుకు పై ఎత్తేసిన కాంగ్రేస్ పార్టీ ఎన్నికల్లో తులం బంగారాన్ని ఎత్తుకుంది,వర్కౌట్ అయింది గెలిచింది అని మాట్లాడుకుంటున్న జనం**

**తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 16**

తెలంగాణ ఆస్తిత్వం,నీ నీళ్లు నిధులు నియామకాల ట్యాగ్ లైన్,లాంటి ప్రత్యేక దృక్పథం తో వచ్చిన బిఆర్ ఎస్ పార్టీ రెండు దఫాలు, పదేళు అధికారాన్ని ఆ రగించింది, ప్రతి సంక్షేమ పథకం వెనుక జరిగిన స్కాములు, ప్రతి ప్రాజెక్టు రీ డిజైనింగ్ పేరున జరిగిన దోపిడీ, అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కు అయ్యారు. ఎవరికి దొరికిన కాడికి వాళ్లు దోచుకున్నారు, ,ఏసీబీ దాడుల్లో అధికారుల ఇండ్లలో దొరుకుతున్న డబ్బుల కట్టలే నిదర్శనంగా నిలుస్తున్నాయి..ఇప్పుడు ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ ఎస్ మించిన పన్నాగం పన్నింది.జనం నమ్మారు గెలిచింది. 10 ఏళ్ల బి ఆర్ఎస్ అవినీతిని, చేసిన నిర్వాకాన్ని దోపిడీని బట్టబయలు చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ పడ్డది,. కాబట్టి కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసే కార్యక్రమంలో భాగంగా మానుకోట మాజీ మంత్రి సరికొత్త నాటకానికి తెరతీసింది.యూరియా కొరత అంశాన్ని గాయి గాయి చేస్తోంది, మహానటి సావిత్రిని మైమరిపిస్తుంది అని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఎద్దేవా చేశారు, మంత్రి రాథోడ్ సత్యవతిపై ఆయన వేసిన సెటైర్ బలంగా పనిచేసింది, హాస్యం కూడా పండినట్లుగా టాక్ నడుస్తోంది,ప్రజల పై ఆమెకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటి అని కూడా. మాట్లాడుకుంటున్నారు.అధికారులు ప్రత్యేకంగా ఆమెకు 10 యూరియా కట్టలు ఇవ్వడం ఏమిటి?వాటిని ఇంట్లో దాచుకొని, తిరిగి పదిమంది జనాన్ని వెంటపెట్టుకొని యూరియా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద క్యూ కట్టడం ఏమిటి? వింతగా మాట్లాడు కుంటున్నారు. బీజేపీ ఉద్దేశ్య పూర్వకంగా సృష్టించిన కొరత కాబట్టి బీజేపీని వదిలేసి కాంగ్రెస్ పై దుమారం లేపడం వలన, కేవలం మంత్రి సత్యవతి రాథోడ్ న్యూసెన్స్ ను క్రియేట్ చేస్తోంది. అని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అభిప్రాయంగా అర్థం అవుతోంది.. ఓ ప్రక్కన సంక్షేమ పథకాలతో జనాన్ని జోకొట్టిన బిఆర్ ఎస్ పార్టీపై ఎత్తుకు పై ఎత్తేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తులం బంగారం కూడా ఇస్తామని చెప్పింది, జనం నమ్మారు, వర్క్ అవుట్ అయ్యింది గెలిచింది, ఎన్నికల ముందు ఒకరిని మించి ఇంకో పార్టీ ఇచ్చే హామీల వ్యవహారాల పట్ల జనం కొంత చైతన్యం పొందారు.బిఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు, పథకాలు, కదా మామిషుపైన, కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన పథకాలపై అమలుపై సాధ్యాసాధ్యాలను చర్చించు కుంటున్న సందర్భం లో
యూరియా కొరత పై మంత్రి సత్యవతి రాథోడ్ క్యూలో నిలిచి,మరి జనాన్ని రెచ్చగొట్టె పనిలో ఉన్నదని జనం మాట్లాడుకోవడం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది. జనం కోసమా! లేకుంటే మంత్రి న్యూసెన్స్ చేస్తోందా? అనే అనుమానాలు రాకుండా మంత్రి సత్యవతి రాథోడ్

## యూరియా కష్టాలకు బాధ్యత కేంద్రానిదే: సిపిఐ



తొలి సమయం, వనపర్తిసెప్టెంబర్, 16.
రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ విమర్శించారు. యూరియా సరఫరా లో పాలకుల వైఫల్యాన్ని నిరసిస్తూ గోపాల్పేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. తాసిల్దార్ పాండుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేంద్రం సకాలంలో సరఫరా చేసి ఉంటే కష్టాలు వచ్చేవి కావన్నారు. పనులు వదులుకొని బస్తా యూరియా కోసం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పడిగా పలికాస్తున్నారని, దొరకక నిరాశతో వెళ్ళిపోతున్నారన్నారు. వరిపైర్లు పొట్ట కొరకు దశకు వస్తున్నాయని యూరియా వేయకుంటే దిగుబడి తగ్గుతుందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పానగల్ పి ఎస్ సి ఎస్ లో ఆరవ తేదీన పేర్లు నమోదు చేసుకున్న వారికి 15వ తేదీన యూరియా ఇచ్చారన్నారు. గోపాల్పేటలో నాలుగైదు రోజుల నుంచి తిరుగుతున్న యూరియా దొరకటం లేదని రైతుల చెపుతున్నారన్నారు. గోపాల్పేట, గణపురం, ఆత్మకూరు, పానగల్ తదితర మండలాల్లో ఆందోళనలు జరిగాయి అన్నారు. యూరియాను పిఎసిఎస్ ల వద్దనే కాకుండా రైతు వేదికల వద్ద గ్రామాల్లోప్రవేట్ డీలర్ల ద్వారా అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేయించాలన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె.చంద్రయ్య,శ్రీరామ్, కృష్ణవేణి, జయమ్మ, గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతయ్య, మండల సహాయ కార్యదర్శి కురుమూర్తి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## బోడు పోలీస్ స్టేషను సందర్శించిన ఇల్లందు డిఎస్పి ఎన్




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 16. ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను , బోడు పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించి, వివిధ విభాగాలలో జరుగుతున్న కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.డీఎస్పీ మాట్లాడుతూ %-% పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించాలనీ, స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడే క్రమంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం అందించాలన్నారు.నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు, మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నేర నియంత్రణ, చట్ట సువ్యవస్థ పరిరక్షణలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు.అలాగే స్టేషన్ ప్రాంగణం శుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణలో ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని డిఎస్పీ గారు సూచించారు. ప్రజలకు న్యాయం అందించే దిశగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని కోరారు.

## పోలీసుల అత్యుత్సాహంతో ఆందోళనపడ్డ కార్మికులు

## ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్.




తొలిసమయం, వనపర్తిసెప్టెంబర్, 16వనపర్తి పట్టణ పోలీసుల అత్యుత్సాహం వల్ల కార్మికులు ఆందోళన చెందారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ హైదరాబాదులో ఎలాంటి ఆందోళనకు పిలుపు లేనప్పటికీ అత్యుత్సాహంతో వనపర్తి జిల్లా జనరల్ ఆస్పత్రి లో విధుల్లో ఉన్న ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు నరసింహ రాజేష్ కుమార్ బాలకృష్ణ శ్రీకాంత్, కార్మికులను అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్కుతరలించాలన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళనకు గురయ్యారన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్య తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆందోళన పిలుపు ఉన్నప్పుడు కనీసం ఉన్నత స్థాయి నాయకులతో సమాచారం కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు.

## పోలీస్ ల అతత్సాహం తో ఆందోళన పడ్డ కార్మికులు...

## ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్.

తొలిసమయం, వనపర్తిసెప్టెంబర్, 16వనపర్తి పట్టణ పోలీసుల అత్యుత్సాహం వల్ల కార్మికులు ఆందోళన చెందారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ హైదరాబాదులో ఎలాంటి ఆందోళనకు పిలుపు లేనప్పటికీ అత్యుత్సాహంతో వనపర్తి జిల్లా జనరల్ ఆస్పత్రి లో విధుల్లో ఉన్న ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు నరసింహ రాజేష్ కుమార్ బాలకృష్ణ శ్రీకాంత్, కార్మికులను అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్కుతరలించాలన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళనకు గురయ్యారన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్య తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆందోళన పిలుపు ఉన్నప్పుడు కనీసం ఉన్నత స్థాయి నాయకులతో సమాచారం కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు.

## మరిపెడ మండలంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల పర్యటించిన జిల్లా కలక్టర్

## పిల్లలకు షెడ్యూల్ ప్రకారం బ్రేక్ ఫాస్ట్,లంచ్ డిన్నర్, వైద్య పరీక్షలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 16:మరిపెడ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, సూచించారు. వచ్చిన రైతులకు నీడ మంచి నీటి వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చెయ్యాలని సూచించారు,యూరియా అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికి అప్పుడు నమోదు చెయ్యాలని యూరియా పంపిణీ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు,మరిపెడ మండలంలో గిరిపురంలో ఉన్న కేజీబీవీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు,

హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు,

పిల్లలకు షెడ్యూలు ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వైద్య పరీక్షలు, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు,కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ప్రాథమిక సహకార వ్యవసాయ సొసైటీ నరసింహలపేట, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహుల పేటను సందర్శించారు,

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు:

## ఎస్ హెచ్ ఓ . టీ. సురేష్



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 16.జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రబాను సూచనల మేరకు. ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్ ఐ హసీనా తో పాటు సిబ్బందితో కలిసి పలు సెంటర్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని ఆరోగ్య నికి నష్టం జరుగుతుందని లివర్ ప్రాబ్లం గుండె జబ్బులు మెదడు పనితీరు మందగించడం జరుగుతుందిని, మద్యం తాగిన తర్వాత వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, కుటుంబ కలహాలు జరుగుతాయని ఆర్థికంగా నష్టం జరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. యువత భవిష్యత్తు దెబ్బ తినడం చదువు ఉద్యోగం జీవిత లక్ష్యాలు నాశనం అవుతాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండి మీరు మద్యం సేవించకపోతే పిల్లలు కూడా దూరంగా ఉంటారని, మంచి జీవన విధానం కోసం మద్యం నుంచి దూరంగా ఉండండి కుటుంబం ఆనందంగా, సమాజం శాంతిగా ఉండాలంటే మద్యానికి దూరంగా ఉండాలని తెలిపారు.

# అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ %-% సేవా కార్యక్రమాల్లో ఆదర్శం



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 16.మానవ సేవే మాధవ సేవ అనే నినాదాన్ని కర్తవ్యంగా తీసుకుని సమాజంలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ వస్తున్న అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పల్లెర్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల రజనీకాంత్ మాట్లాడుతూ 2009లో సమాజంలో పదిమందికి మంచి చేయాలనే సంకల్పంతో కొంతమంది స్నేహితులతో కలిసి యెలుగూరి నగేష్ కుమార్, పాబోలు మణికిరణ్, నరేంద్రుల అభిలాష్, అనంతుల రాంబాబు, వనం కృష్ణమోహన్, కలవల ప్రవీణ్, సముద్రాల రత్నాకర్, గౌరిశెట్టి నగేష్, దివ్వెల రమేష్ తదితర యువకులు కలిసి ఈ ట్రస్ట్‌ను స్థాపించామన్నారు. అప్పటినుంచి విద్యార్థులకు పుస్తకాలు, ల్యాప్టాప్‌లు, కాలేజీ ఫీజులు, పేదవారికి వైద్య సహాయం అందిస్తూ ఈ సంస్థ కొనసాగుతుందన్నారు.

ఇటీవల ఇల్లందులోని స్టేషన్ బస్తీ ప్రాంతానికి చెందిన తల్లాడ మాధురి గొంతు ఇన్ఫెక్షన్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆమె భర్త నాగేశ్వరరావు అతి తక్కువ ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నందున వైద్య ఖర్చులు భరించడం కష్టమైంది. ఈ పరిస్థితిని గమనించిన మంగళవారం అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి మాధురి వైద్య చికిత్స కోసం ₹10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించింది తెలిపారు.

ఇప్పటికే అనేక పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఈ ట్రస్ట్ స్థానిక ప్రజల అభిమానాన్ని, ఆశీర్వాదాలను పొందుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ట్రస్ట్ సభ్యులు సంకల్పించారని అన్నారు.

అలాగే ఈ సందర్భంలో పేద కుటుంబానికి చెందిన మాధురికి మెరుగైన వైద్యం అందించేందుకు ఇతర దాతలు కూడా సహాయం చేయాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మరి కొంతమంది దాతలు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, సంఘం సభ్యులు అమర్ గుప్తా, యెలుగూరి సతీష్, సంకా సత్య నాగేంద్ర శ్యామ్, నూనె వీరభద్రం తదితరులు ఆర్థిక సాయం అందించారు.

# దాసరి పాపయ్య కుటుంబాన్ని పరామర్శించి,25 కేజీల బియ్యం అందజేత..

## హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్16 మున్సిపాలిటీ కేంద్రంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వీధి దగ్గర ఇటీవలే అనారోగ్యంతో మరణించిన దాసరి పాపయ్య కుటుంబాన్ని పరమర్శించారు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ టీం సభ్యులు మృతుడి నివాసగృహంలో దాసరి పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని లేబర్ కార్డు ద్వారా రావలసిన డబ్బులను ఇప్పిస్తామని అన్నారు, పాపయ్య భార్య స్వరూప కుమారుడు రమేష్. పెద్ద కుమార్తె స్రవంతి . చిన్న కుమార్తె కవిత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య,



మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు పోతుల దిలీప్.సందీప్.నవీన్.రాజు. తదితరులు పాల్గొన్నారు,

# ప్రజల ప్రతి అవసరం లో తమ వంతు భాగస్వామ్యం పంచుకుంటున్నా జిల్లా పోలీసు యంత్రాంగం

## మహబూబాబాద్ జిల్లాలో ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పర్యవేక్షణలో ప్రజాపోలీసింగ్.

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 16 2025: ప్రజల ప్రతి అవసరంలో, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఖచ్చితంగా తమవంతు భాగస్వామ్యం ఉంటుందనే తరహాలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పర్యవేక్షణలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజాపోలీసింగ్ విధానాన్ని అంకితభావంతో అమలుపరుస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటుంది. యూరియా కోసం ఊరు వాడ గోల గోల గా మారిన సందర్భంలో అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచి ప్రశాంతంగా యూరియా పంపిణీ జరిగేలా చూస్తూ రైతన్నల దీవెనలు అందుకున్న మహబూబాబాద్ పోలీస్ యంత్రాంగం.ఇప్పుడు అనేక రోడ్డుప్రమాదాలకు కారణమవుతూ, వాహనదారులను గాయాలపాలు చేస్తున్న, కొన్ని సందర్భాల్లో ప్రాణాలనే హరిస్తున్న రోడ్లపై ఏర్పడిన గుంతలపై దృష్టి పెట్టారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారనే ఆలోచనకన్నా మన పరిధిలో, మనం చేయగలిగింది సమస్య పరిష్కారం కోసం ఏదో ఒకటి చేద్దాం అనే ఆలోచనతో రంగంలోకి దిగారు, ప్రజలు కూడా ఆ



మార్గంలో అడుగులు వేయాలని కోరుతున్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచనతో ఎవరి పోలీస్ స్టేషన్ పరిధిలో వారు తమ స్వంత ఖర్చులతో ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను పూడ్చడం, రహదారి పక్కన గుబురుగా పెరిగిన చెట్లను తొలిగించడం కార్యక్రమాన్ని చేపట్టారు. కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో మొగిలిచర్ల నుంచి బలుపాల వరకు కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్ ఆధ్వర్యంలో గుంతలను పూడ్చి, చెట్లను తొలిగించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్-కేసముద్రం రోడ్ లో చెట్ల తొలగింపు, గుంతల పూడ్చువేత కార్యక్రమం చేపట్టారు. పోలీస్ అధికారులే స్వయంగా శ్రమదానం చేస్తూ, పార, గొడ్డళ్ళు పట్టి మండుటెండలో పనిచేసి ప్రజల్లో స్ఫూర్తి నింపారు. మీ భద్రత మా బాధ్యత నినాదంతో ఫ్రెండ్లీ పోలీసింగ్, ప్రజా పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతూ,ప్రజల్లో స్ఫూర్తిని, ప్రధానంగా యువతలో మంచి ఆలోచనలను నింపుతున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పర్యవేక్షణలోని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరును మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రజలంతా ప్రశంసిస్తున్నారు.

# జీతాలు పెంపు కై గిరిజన ఆశ్రమ పాఠశాల కార్మికుల సమ్మె



## మద్దతు తెలిపిన గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ అమర్ సింగ్

తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 16 : గిరిజన హాస్టల్ లలో పనిచేస్తున్న కార్మికుల సమ్మెకు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ అన్నారు. గిరిజన హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు, పోస్టుమట్రిక్, డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకత్వం స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండలోని ఆశ్రమ గిరిజన పాఠశాలను సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో గిరిజన హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, కార్మికులు తమ శ్రమను వెచ్చించి గిరిజన బిడ్డల కోసం శ్రమిస్తున్నారని వారి జీవన విధానంలో జరుగుతున్న ఖర్చులకు తగ్గట్టుగా వేతనాలు ఉండకపోవడం చాలా దారుణమన్న ఆయనమంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గించుకుని గిరిజన బిడ్డల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సభ్య సమాజం మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

తొలి సమయం (దిన పత్రిక)

బుధవారం 17 సెప్టెంబర్ 2025

# రాయదుర్గంలో నూతన పాస్ పోర్టు సేవా కేంద్రం ప్రారంభం

**నగరానికి మరో పాస్ పోర్టు కేంద్రం**

**అవసరం: ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



శేరిలింగంపల్లి, ప్రజావాణి: హైటెక్స్ సిటీ ఐటి కారిడార్ పరిధిలోని రాయదుర్గంలో నుతనంగా పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. గతంలో షేక్ పేటలో ఉన్న కేంద్రాన్ని రాయదుర్గంకు మార్చి, అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. నూతన పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి డి.శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 1కోటి మంది నూతనంగా పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, అందులో తెలంగాణ వాటా 11లక్షల వరకు ఉంటుందన్నారు. తెలంగాణలో ఉంటున్న ప్రజలు ఇతర దేశాల్లో విద్య, వ్యాపారం, టూరిజం కోసం ఎక్కువగా పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేస్తున్నారని, దేశ వ్యాప్తంగా చూస్తే తెలంగాణలోనే ఎక్కువగా పాస్ పోర్టు దరఖాస్తులు ఉంటున్నాయన్నారు. ముఖ్యంగా నగర ప్రజలకు మూడు పాస్ పోర్టు సేవా సెంటర్లు సరిపోవడం లేదన్నారు. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో పాస్ పోర్టు కోసం నెలల తరబడి నిరీక్షించవలసి వచ్చేదని, కానీ నేడు ఆ సరిస్థితి లేదన్నారు. పాస్ పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం 3రోజుల్లోనే పూర్తిచేస్తున్న తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనంగా నిలుస్తున్నారని తెలిపారు. నూతన పాస్ పోర్టుల జారీలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ-పాస్ పోర్టులు సైతం నేడు చలామణిలోకి వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పాస్ పోర్టు సేవా కేంద్రాలను ఆధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ముందుకు వచ్చిందని, అందులో భాగంగా నగరంలో ఉన్న పాస్ పోర్టు సేవా కేంద్రాలను టిసిఎస్ భాగస్వామ్యంతో ఆధునీకరించినట్లు తెలిపారు. చీఫ్ పాస్ పోర్టు అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటి కారిడార్ పరిధిలో ఏర్పాటు చేసిన రాయదుర్గం పాస్ పోర్టు సేవా కేంద్రం అన్ని హంగులతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గతంలో రోజుకు 700 అప్లికేషన్ల సౌకర్యం ఉన్న కేంద్రాన్ని రాయదుర్గం సెంటర్లో 1వెయ్యికి పెంచామన్నారు. ఈ పాస్ పోర్టులతో ప్రాడ్ ను అడ్డుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రీజనల్ పాస్ పోర్టు అధికారి స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

# 16 వేల మంది విదేశీయులను దేశం నుంచి బహిష్కరించనున్న కేంద్రం!

న్యూఢిల్లీ: దేశం నుంచి 16 వేల మంది విదేశీయులను బహిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లో ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త వలస చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. నార్కోటిక్స్ రవాణా ఇతర నేరాలతో సంబంధమున్న దాదాపు 16,000 మంది విదేశీయులను దేశం లోని పలు ప్రాంతాల్లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అదుపులోకి తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉన్నవారందరినీ దేశం నుంచి బహిష్కరించడానికి హెూం మంత్రిత్వశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు పలు జాతీయ మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. ఫోర్జరీ పత్రాలతో దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయులకు కఠిన శిక్షలు విధించే కొత్త చట్టం సెప్టెంబర్ 2న అమల్లోకి వచ్చింది. వలసలు, విదేవీయుల చట్టం 2025 గా వ్యవహరిస్తున్న దీనిని బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్ ఆమోదించగా, ఏప్రిల్ 4న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. నాలుగు పాత చట్టాల స్థానంలో ఇది అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో దేశం లోకి ప్రవేశించిన విదేశీయులకు కనిష్టంగా రెండేళ్లు, గరిష్టంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ. లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా, భారత్‌లో పేదరికంలో మగ్గుతున్నవారు కోట్లాది మంది ఉన్నారు. పేదరికాన్ని అంతం చేయడానికి ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. అయితే ఈ సమస్య పరిష్కారంలో అక్రమ వలసలు ప్రధాన అడ్డుగోడగా నిలుస్తున్నాయి. సరిహద్దు దేశాల నుంచి అక్రమంగా ప్రవేశించిన విదేశీయులు చట్ట విరుద్ధంగా ఉండటమే కాకుండా అసలైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ ఫలాలను వీరు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం అమల్లోకి తీసుకువచ్చిన వలసలు, విదేశీయుల చట్టం ద్వారా వారిని దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటోంది.

# సర్ఫరాజ్‌కు మెట్రో బాధ్యతలు



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులతో పాటు నాన్ కేడర్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. చాలా ఏళ్లుగా మెట్రోరైల్ ఎండిగా పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుడిగా (పట్టణ, రవాణా) నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో హైదరాబాద్ మెట్రోరైల్ ఎండిగా సర్ఫరాజ్ అహ్మద్‌కు ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇక, హెచ్ఎండిఏ సెక్రటరీగా కోటం శ్రీవాత్సకు అదనపు బాధ్యతలను కట్టబెట్టింది.ఇక, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా శృతి ఓజాను తిరిగి నియమించగా, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీగా కృష్ణ ఆదిత్య, కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రాజిరెడ్డిని హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సిఈఓగా ఉన్న జితేందర్‌రెడ్డిని టిడి ఆయిల్‌ఫెడ్ ఎండిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ప్రస్తుతం హెచ్ఎండిఏ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఉపేందర్ రెడ్డిని హెచ్ఎండిఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా (సబ్ అర్బన్ రీజియన్)గా ప్రభుత్వం బదిలీ చేసింది. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఎస్‌జిఎంసి అధికారి టి.వెంకన్నను హెచ్ఎండిఏలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (కోర్ అర్బన్ రీజియన్ అండ్ మెట్రోరైల్)గా నియమిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యుత్‌శాఖలో అవినీతి అనకొండ





అక్రమాస్తుల కేసు లో మరోభారీ తిమింగలం ఎసిబికి చిక్కింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నరన్న ఆరోపణలతో ఎసిబి అధికారులు విద్యుత్ శాఖ ఎడిఈ ఇ ల్లు,బంధువుల ఇళ్లపై మంగళవారం దాడులు చే శారు.ఎసిబి అధికారుల దాడులో ఇంజనీర్‌కు సం బంధించిన ఆస్తులను భారీగా కనుగొన్నారు. ఎరు గు అంబేద్కర్ టిజిఎస్‌పిడిసిఎల్, ఇబ్రహీంబాగ్ పరిధిలో ఆపరేషన్స్ ఎడిఈగా (అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్) పనిచేస్తున్నాడు. అంబేద్కర్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని పలువురు ఎసిబికి పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేసి ఎసిబి అధికారులు కొండాపూర్‌లో ఎడిఈ ఇల్లు, బంధువులు, బినామీలకు చెందిన 15 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. మెదక్, సూర్యపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో 12 బృందాలు దాడులు చేశాయి. ఎసిబి సోదాల్లో ఎడిఈకి సంబంధించిన ఆస్థులు భారీగా కనుగొన్నారు.ఎడిఈ బినామి ఇంట్లో రూ.2,18,00,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎడిఈకి శేరిలింగంపల్లిలో ఫాట్, గచ్చిబౌలిలో జి ప్లస్ ఫైవ్ భవనం, అంతార్ కెమికల్ కంపెనీ పేరుతో 10 ఏకరాల భూమి, హైదరాబాద్‌లో ఖరీదైన ప్రాంతంలో ఆరు ప్లాట్లు, ఫాం హౌస్, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లను కనుగొన్నారు. ఎడిఈకి సంబంధించిన ఆస్తులు ప్రభుత్వ విలువ ఆధారంగా రూ.50కోట్లు ఉండగా, మార్కెట్ విలువ దీనికి పది రెట్లు ఉంటుందని తెలిసింది. మరికొన్ని ప్రాంతాల్లో దాడులు కొనసాగుతున్నాయని ఎసిబి అధికారులు పేర్కొన్నారు. ఎఈడి అంబేద్కర్ కారులో రూ.5.50 లక్షల నగదు, బ్యాంక్‌లో రూ.70లక్షల డిపాజిట్లు, స్టాక్ మార్కెట్ షేర్లలో రూ.36లక్షలు పెట్టుబడిపెట్టాడని ఎసిబి డిఎస్పి తెలిపారు. ఎడిఈ అంబేద్కర్‌ను అరెస్టు చేసిన ఎసిబి అధికారులు వైద్య పరీక్షలు చేయించి, నాంపల్లిలోని ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జి ఆదేశాల మేరకు అంబేద్కర్‌ను రిమాండ్‌కు తరలించారు.

# బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే - సబితా ఇంద్రారెడ్డి






మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల చెరువు ఘాట్లను దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగల సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదని గుర్తుచేశారు.ఒకప్పుడు చెరువులు మురికి కుప్పాలుగా ఉండేవి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ, ఎస్ ఎన్ డి పి నాలాల్ నిర్మించి, పూడికతీతల ద్వారా చెరువులు అతి సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని ఆమె తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి కోసం ప్రభుత్వం చెరువుల్లో చేపలు విడిచేవారని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క చెరువులో కూడా చేపలు విడలేదని మండిపడ్డారు.గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. విజన్ ఉన్న నాయకుడైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ %-% బోనాల పండుగల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేవారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఏబీవీపీ ధర్నా





**ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పథకాల ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర**

**ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్**

**విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి విఫలం**





: కాంగ్రెస్ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలే విద్యా వ్యవస్థ ను అంధకారంలో కి నెట్టుతున్నాయి. రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఏబీవీపీ భారీ ధర్నా చేయడంతో అరెస్ట్ చేసి అధిబట్ల పోలీస్ స్టేషన్ కి తరలించిన పోలీసులు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ మాట్లాడుతూ...పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పథకాలను ఎత్తివేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని కందడి శ్రీరామ్ ఆరోపించారు.

స్వయంగా ఈ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం వద్ద నయా పైసా లేవని వెల్లడించడం దీనికి బలాన్ని చేకూరుస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తం అయిన విద్యావ్యవస్థను మా ప్రజాప్రభుత్వంలో గాడిలో పెడతామని, అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 20 నెలల కాలం దాటినప్పటికీ 8500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను అరిగోస పెడుతున్నదన్నారు. ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ రాష్ట్రంలో పంచడానికి భూములు లేవు, చదువొక్కటే భవిష్యత్తు మారుస్తుంది, దానికోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తానని చెప్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు రోడ్లు ఎక్కి తమకు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని, ఉన్నత చదువులకు వెళ్లలేకపోతున్నామని నిరసనలు చేస్తున్నానందుకు వారిపై కేసులు పెడుతున్నారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చట్లేదనీ, ఈ రాష్ట్రానికి 3 లక్షల 4 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని కేవలం విద్యారంగానికే 40000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించామని ఉస్మానియా యూనివర్సిటీలో చెప్పిన ముఖ్యమంత్రి విద్యా శాఖ నిధుల వాడకం పై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమా? అని వారు ప్రశ్నించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101